

తెహెలా 1

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 282 మంగళవారం 17 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన డాన్ మిగెల్ ఏంజెల్ ఫెలిక్స్ గల్లార్డో

1989 నుంచి జైలుశిక్ష అనుభవిస్తున్న గ్యాంగ్‌లార్డ్ కార్టెల్ వ్యవస్థాపకుడు అమెరికా డ్రగ్ ఏజెంట్ కికీ కెమరెనా హత్య కేసులో ప్రధాన దోషి గల్లార్డో పతనంతోనే 'ఎల్ చాపో' వంటి కొత్త డ్రగ్ లార్డ్స్ తెరపైకి


2

ఎన్విడియా సీఈఓ పదవికి రాజీనామా చేసిన హువాంగ్ పునరాగమనానికి యత్నాలు

హువాంగ్‌కు మద్దతుగా రంగంలోకి దిగిన ఎలాన్ మస్క్, టిమ్ స్వీనీ వంటి టెక్ దిగ్గజాలు హువాంగ్ పునరాగమనాన్ని వ్యతిరేకిస్తున్న అమెరికా ట్రెజరీ విభాగం బోర్డుపై ఒత్తిడి తెచ్చేందుకు 'వార్ రూమ్' ఏర్పాటు చేసిన హువాంగ్ మద్దతుదారులు


2

హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్..

నగరంలో నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) వార్షిక సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. నవంబర్ 19 నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చెందిన 3,000 మందికి పైగా ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, రవాణా, ఆతిథ్య ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. - మిగతా2లో



శ్రీశైలం జలాశయంలో 829 అడుగులకు పడిపోయిన నీటి మట్టం


2

వరుసగా వాయిదా పడుతున్న కేఆర్ఎంబీ జీఆర్ఎంబీ సమావేశాలు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య తేలని తాగునీటి కేటాయింపులు సకాలంలో నిర్ణయాలు తీసుకోకుంటే వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి

తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు ఊరట.. పరీక్ష ఫీజు గడువు పొడిగింపు



2

ఆలస్య రుసుము లేకుండా నవంబర్ 26 వరకు అవకాశం జనవరి 4 వరకు ఆలస్య రుసుముతో చెల్లింపులకు ఛాన్స్ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు ఆన్‌లైన్‌లో మాత్రమే ఫీజు చెల్లించాలని స్పష్టీకరణ

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

పోలీసులకు గొంతు నమూనాలు ఇవ్వాల్సిందేనని కోర్టు స్పష్టీకరణ మినీ మేడారం జాతరలో సీపీపై అనుచిత వ్యాఖ్యల కేసులో విచారణ కౌశిక్ రెడ్డికి ప్రక్రియాపరంగా తగిలిన ఎదురుదెబ్బగా న్యాయ నిపుణుల విశ్లేషణ


2

భారత్ సమ్మిట్ వేదికగా విదేశీ నేత చేసిన వ్యాఖ్యల పై బీజేపీ ఆగ్రహం


2

హైదరాబాద్‌లోని ఎఫ్ఆర్ఆర్‌వోకు ఫిర్యాదు చేసిన బీజేపీ బృందం వీసా నిబంధనల ఉల్లంఘన కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్ సమ్మిట్ నిర్వాహకులు నిధుల పై సమగ్ర విచారణ జరపాలని విజ్ఞప్తి



మొయినాబాద్ టీపీఓ గుండు వాణి పై ఏసీబీ కేసు నమోదు

2

ఆదాయానికి మించిన ఆస్తుల కేసు.. 10 చోట్ల ఏకకాలంలో సోదాలు లంచం కేసు తర్వాత మరో చిక్కు.. అధికారిణి ఆస్తుల పై ఏసీబీ నజర్ రూ.75 వేల లంచం కేసు.. ఇప్పుడు ఆస్తుల లెక్కలు తీస్తున్న ఏసీబీ

హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్..

నగరంలో నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) వార్షిక సదస్సుకు సంబంధించిన ఏర్పాట్ల పై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమీక్ష నిర్వహించారు. నవంబర్ 19 నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చెందిన 3,000 మందికి పైగా ప్రతినిధులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, రవాణా, ఆతిథ్య ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సదస్సులో భాగంగా నవంబర్ 18వ తేదీ నుంచే సాంకేతిక ప్రదర్శన ప్రారంభం కానుంది. ఇందులో 400కు పైగా ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయనున్నారు. రహదారుల నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, అధునాతన యంత్ర పరికరాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచనున్నారు. ముఖ్యంగా తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపదను ప్రతిబింబించేలా రామప్ప దేవాలయ పెవిలియన్‌ను ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దనున్నారు. రాష్ట్రంలో చేపట్టిన రహదారులు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిని కూడా ఈ వేదిక ద్వారా జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేయనున్నారు. సదస్సుకు హాజరయ్యే అతిథులకు తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పేలా హైదరాబాద్ ప్రసిద్ధ వంటకాలతో ప్రత్యేక ఆతిథ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే నవంబర్ 19, 20, 21 తేదీల్లో ప్రతినిధుల కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. తెలంగాణ కళలు, సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు ఈ కార్యక్రమాల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సదస్సు చివరి రోజైన నవంబర్ 22న జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధుల కోసం ప్రత్యేక పర్యాటక పర్యటనలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని చారిత్రక, పర్యాటక ప్రదేశాల విశిష్టతను వారికి పరిచయం చేసేలా ఈ పర్యటనలు రూపొందించనున్నారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి రోడ్లు, భవనాలు, పర్యాటక, సాంస్కృతిక, పోలీస్, రవాణా తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన హై కోర్టు

కరీంనగర్ పోలీస్ కమిషనర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. తన గొంతు నమూనాలు (వాయిస్ శాంపిల్స్) ఇవ్వాలని పోలీసులు జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో ఆయన పోలీసు దర్యాప్తునకు సహకరించి వాయిస్ శాంపిల్స్ ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది.

కేసు నేపథ్యం:

ఈ ఏడాది జనవరి 29న జరిగిన మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా అప్పటి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారని, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై కరీంనగర్ జిల్లా వీణవంక పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఘటన నాటి ఆడియో, వీడియో రికార్డులను పరిశీలించిన పోలీసులు.. వాటిని సరిపోల్చేందుకు కౌశిక్ రెడ్డి గొంతు నమూనాలను సేకరించాలని నిర్ణయించారు.

కోర్టులో వాదనలు:

వాయిస్ శాంపిల్స్ సేకరణకు సంబంధించి మేజిస్ట్రేట్ కోర్టు అనుమతి ఇవ్వడంతో దర్యాప్తు అధికారులు కౌశిక్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. అయితే, కింది కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను, పోలీసు నోటీసులను రద్దు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే హైకోర్టులో రివిజన్ పిటిషన్ వేశారు. పోలీసుల చర్య చట్టవిరుద్ధమని, తన హక్కులను కాలరాయడమేనని కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. నేర విచారణ లో భాగంగా ఆధారాలను శాస్త్రీయంగా ధ్రువీకరించేందుకు నిందితుల వాయిస్ శాంపిల్స్ సేకరించడం సాధారణ ప్రక్రియేనని స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలను క్షుణ్ణంగా పరిశీలించిన హైకోర్టు.. దర్యాప్తు ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేస్తూ కౌశిక్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసింది.

భారత్ సమ్మిట్ వేదికగా విదేశీ నేత చేసిన వ్యాఖ్యల పై బీజేపీ ఆగ్రహం

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన 'భారత్ సమ్మిట్' వేదికగా విదేశీ రాజకీయ ప్రతినిధులు చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సదస్సులో భారత వ్యతిరేక, రెచ్చగొట్టే రాజకీయ వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నేతృత్వంలోని పార్టీ ప్రతినిధి బృందం సోమవారం ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేసింది. నవంబర్ 12 నుంచి నవంబర్ 14 వరకు నగరంలో నిర్వహించిన ఈ సదస్సులో విదేశీ ప్రతినిధులు చేసిన ప్రసంగాలు దేశ సమగ్రతకు భంగం కలిగించేలా ఉన్నాయని బీజేపీ నేతలు ఆరోపించారు. ఎఫ్ఆర్ఆర్ఓ అధికారిని కలిసిన అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడారు. ఇటలీకి చెందిన యూరోపియన్ సోషలిస్ట్ పార్టీ నాయకుడు జియాకోమో ఫిలిబెక్ ఈ సదస్సుకు హాజరై భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారంలో భాగంగా వాడుతున్న 'ఓట్ చోర్, గద్దీ చోడ్' అనే నినాదాన్ని ఆయన ఉద్దేశపూర్వకంగా ప్రస్తావించారని, ఇది స్పష్టంగా భారత అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకోవడమేనని మండిపడ్డారు. వీసా నిబంధనల ప్రకారం ఏ విదేశీయుడైనా తాను సందర్శించే దేశానికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని రామచందర్ రావు గుర్తుచేశారు. అయితే అందుకు విరుద్ధంగా సదరు నేత భారత ప్రభుత్వం, ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరిచేలా వ్యవహరించారని ఆరోపించారు. ఇటలీ ప్రతినిధి ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో వేదికపై ఉన్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చప్పట్లు కొట్టడం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవ్వడం దేశాన్ని అవమానించడమేనని, కానీ వారికి ఆ విషయం అర్థం కాలేదని ఆయన విమర్శించారు. దేశాన్ని కించపరిచేలా వ్యవహరించిన ఈ చర్యకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారెనర్స్ చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం దేశానికి, దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించే విదేశీయులకు 3 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని, దీని ప్రకారం ఫిలిబెక్ పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత డిమాండ్ చేశారు. ఆ వ్యాఖ్యలు చేసిన అనంతరం సదరు వ్యక్తి దేశం విడిచి వెళ్లిపోయారని, అతడిని వెంటనే వెనక్కి రప్పించి చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. కేవలం ఆయనపైనే కాకుండా, ఇలాంటి వ్యక్తులను ఆహ్వానించి భారత గడ్డపై దేశానికి వ్యతిరేకంగా మాట్లాడేందుకు అవకాశం కల్పించిన సదస్సు నిర్వాహకులపై కూడా దేశద్రోహానికి సహకరించిన వారిగా కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. అలాగే భారత్ సమ్మిట్ నిర్వాహకులు, ఈ సదస్సుకు హాజరైన వారి పూర్వాపరాలపై లోతైన దర్యాప్తు జరపాలని రామచందర్ రావు కోరారు. జార్జ్ సోరోస్ వంటి శక్తుల నుంచి నిధులు పొంది, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి, దేశంలో అరాచకం సృష్టించేందుకే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారం పై కేంద్ర దర్యాప్తు సంస్థలు పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు ఊరట.. పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు (ఎస్ఎస్‌సీ 2027) రాయబోయే విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ కీలక సమాచారం అందించింది. పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ, సవరించిన నూతన షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఫీజు చెల్లింపు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఎలాంటి ఆలస్య రుసుము (లేట్ ఫీజు) లేకుండా నవంబర్ 26 వరకు పరీక్ష ఫీజును చెల్లించవచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 8 వరకు అవకాశం కల్పించారు. రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 21 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 23 నుంచి జనవరి 4 వరకు ఫీజు చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు.

ఫీజుల వివరాలను పరిశీలిస్తే..

రెగ్యులర్ విద్యార్థులు మూడు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులు రాసేందుకు రూ.125 ఫీజుగా నిర్ణయించారు. మూడు సబ్జెక్టుల వరకు మాత్రమే రాసేవారు రూ.110 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ కోర్సు విద్యార్థులు రెగ్యులర్ ఫీజుకు అదనంగా మరో రూ.60 చెల్లించాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చారు. పరీక్ష ఫీజు చెల్లింపు విధానంపై విద్యాశాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఫీజు మొత్తాన్ని అధికారిక వెబ్‌సైట్ bse.telangana.gov.in ద్వారా కేవలం ఆన్‌లైన్ పద్ధతిలోనే పాఠశాల లాగిన్ ఉపయోగించి చెల్లించాల్సి ఉంటుంది. మాన్యువల్ ఐఎఫ్ఎంఎస్ చలాన్లు లేదా బ్యాంకుల ద్వారా నేరుగా తీసే ఫిజికల్ చలాన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని స్పష్టం చేసింది. పాఠశాలల ప్రధానో పాధ్యాయులు విద్యార్థుల వివరాలను పరిశీలించి, నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

మొయినాబాద్ టీపీఓ గుండు వాణి పై ఏసీబీ కేసు నమోదు

మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణి (టీపీఓ) గుండు వాణిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కొరడా ఝుళిపించారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆమెపై కేసు నమోదు చేశారు. వాణి ఇల్లు, కార్యాలయంతోపాటు 8 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.6.76 కోట్ల అక్రమాస్తులను గుర్తించారు. అత్తాపూర్‌లో రూ.2.45 కోట్ల విలువైన జీ+2 భవనంతో పాటు మరో రూ. 63 లక్షల విలువైన ఫ్లాట్‌ను ఏసీబీ అధికారులు కనుగొన్నారు. అలాగే జడ్చర్ల, పాలకుర్తిలో ఓపెన్ ప్లాట్లు.. కోయిలకొండలో 1.10 ఎకరాల వ్యవసాయ భూమి, మహబూబ్‌నగర్‌లోని తుల్జా భవానీ వైన్స్‌లో రూ. 50 లక్షల పెట్టుబడులు ఆమె పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఇక వివిధ కంపెనీల షేర్లలో రూ.1.30 కోట్ల మేర గుండు వాణి పెట్టుబడులు పెట్టిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈ సోదాల్లో రూ.5.47 లక్షల నగదు.. బ్యాంకు ఖాతాల్లో రూ.7.97 లక్షలు ఉన్నట్లు గుర్తించారు. 175.1 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. రూ. 50 లక్షల విలువైన రెండు కార్లతో సహా నాలుగు వాహనాలు ఉన్నట్లు గుర్తించారు. అయితే ఇప్పటికే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు టీపీఓ గుండు వాణి పట్టుబడిన విషయం విదితమే. సెప్టెంబర్ 30న రూ.75 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు గుండు వాణి పట్టుబడింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఆమె ఉంది. పీటీ వారెంట్‌పై ఏసీబీ స్పెషల్ కోర్టు ముందు టీపీఓ వాణిని హాజరుపరిచేందుకు అవినీతి నిరోధక శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

శ్రీశైలం జలాశయంలో 829 అడుగులకు పడిపోయిన నీటి మట్టం

శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోవడం, కృష్ణా-గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) సమావేశాలు నిరంతరం వాయిదా పడుతుండడం నేపథ్యంలో.. తెలంగాణ లో తాగునీటి సంక్షోభం పొంచి ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌తో నీటి పంపకాల సమస్యలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో రానున్న వేసవిలో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాలకు నీటి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటిమట్టం 829.10 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, కనీస నీటిమట్టం (834 అడుగులు) కంటే దిగువకు పడిపోయింది. మొత్తం 215.80 టీఎంసీల సామర్థ్యానికి గాను కేవలం 48.57 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. జూరాల, సుంకేసుల, హంద్రీ నదుల నుంచి ఇన్‌ఫ్లోలు పూర్తిగా నిలిచిపోయాయి. నవంబర్ మొదటి తొమ్మిది రోజుల్లోనే 3.03 టీఎంసీల మేర నిల్వలు తగ్గాయి. ఎల్‌నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వార్షిక ప్రవాహాలు 218 టీఎంసీలకు మాత్రమే పరిమితమయ్యాయి. రానున్న రోజుల్లో ఆవిరి కావడం, వేసవి డిమాండ్ పెరగడం వల్ల రిజర్వాయర్‌పై ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు, మే నెల నుంచి జరగాల్సిన 21వ కేఆర్ఎంబీ సర్వసభ్య సమావేశం వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. చివరిసారిగా 2025 జనవరి 21న ఈ సమావేశం జరిగింది. అటు అజెండాపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో 18వ జీఆర్ఎంబీ సమావేశం కూడా నిలిచిపోయింది. దీంతో తాగునీటి కేటాయింపుల పై కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. జనాభా ప్రాతిపదికన లేదా 50:50 నిష్పత్తిలో నీటి కేటాయింపులు చేయాలని తెలంగాణ కోరుతోంది.

ఎన్విడియా సీఈఓ పదవికి రాజీనామా చేసిన హువాంగ్ పునరాగమనానికి యత్నాలు

టెక్నాలజీ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న చిప్ మేకర్ ఎన్విడియాలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. వ్యక్తిగత ఆరోపణల కారణంగా సీఈఓ పదవికి రాజీనామా చేసిన జెన్సన్ హువాంగ్, తిరిగి కంపెనీ పగ్గాలు చేపట్టేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఆయన పునరాగమనం కోసం సిలికాన్ వ్యాలీలోని పలువురు ప్రముఖులు, పెట్టుబడిదారులు ఎన్విడియా బోర్డుపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఈ పరిణామాలపై 'ఫైనాన్షియల్ టైమ్స్' ఒక సవివరమైన కథనాన్ని ప్రచురించింది. కంపెనీలో తన కింద పనిచేసే ఉన్నతాధికారిణి కింబర్లీ పావెల్‌తో పాటు సింగపూర్‌కు చెందిన మెగాస్పీడ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆలిస్ హువాంగ్‌తో జెన్సన్‌కు ఉన్న అఫైర్లు బయటకు రావడంతో ఆయన తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ రాజీనామా 4 ట్రిలియన్ డాలర్ల విలువైన ఎన్విడియాలో నాయకత్వ సంక్షోభానికి దారితీసింది. అయితే, రాజీనామా చేసిన కొన్ని రోజులకే జెన్సన్ హువాంగ్ తిరిగి రావాలని కోరుతూ మద్దతుదారులు ఒక ప్రచారాన్ని ప్రారంభించారు. హువాంగ్‌ను తిరిగి తీసుకురావాలంటూ 'బ్రింగ్ జెన్సన్ బ్యాక్' పేరుతో ప్రారంభమైన ఈ ప్రచారానికి టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్, ఎపిక్ గేమ్స్ సీఈఓ టిమ్ స్వీనీ వంటి దిగ్గజాలు బహిరంగంగా మద్దతు తెలిపారు. హువాంగ్ మద్దతుదారులు ఒక 'వార్ రూమ్' ఏర్పాటు చేసి, బోర్డు సభ్యులను ఒప్పించేందుకు, వైట్‌హౌస్ మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. ఈ ప్రయత్నాలకు జెన్సన్ హువాంగ్ ఆమోదం కూడా ఉందని తెలుస్తోంది. మరోవైపు అల్టిమీటర్ క్యాపిటల్, అట్రైడ్స్ మేనేజ్‌మెంట్ వంటి ఇన్వెస్టర్లు కూడా హువాంగ్‌ను తిరిగి నియమించే అవకాశాన్ని పరిశీలించాలని బోర్డుకు బహిరంగ లేఖ రాశారు. అయితే, హువాంగ్ పునరాగమనానికి కొన్ని అడ్డంకులు కూడా ఉన్నాయి. అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్, ఎన్విడియా నాయకత్వంలో సమూల మార్పులు రావాలని పిలుపునిచ్చారు. ఇది హువాంగ్ రీఎంట్రీకి వ్యతిరేక సంకేతంగా భావిస్తున్నారు. మరోవైపు, జెన్సన్ రాజీనామాకు దారితీసిన ప్రవర్తనపై ఎన్విడియా బోర్డు స్వతంత్ర విచారణ జరుపుతోంది.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన డాన్ మిగెల్ ఏంజెల్ ఫెలిక్స్ గల్లార్డో

మెక్సికోలో ఆధునిక మాదకద్రవ్యాల సామ్రాజ్యానికి పునాదులు వేసిన, గ్యాంగ్‌లార్డ్ కార్టెల్ వ్యవస్థాపకుడు మిగెల్ ఏంజెల్ ఫెలిక్స్ గల్లార్డో (80) కన్నుమూశాడు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న గల్లార్డో గ్వాడలహారాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మరణించినట్లు జాలిస్కో రాష్ట్ర భద్రతా అధికారులు ధ్రువీకరించారు. అవయవాలు విఫలం కావడం వల్లే అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. గ్వాడలహారా సమీపంలోని ప్యూంటె గ్రాండే జైలులో శిక్ష అనుభవిస్తున్న గల్లార్డో ఆరోగ్యం విషమించడంతో రెండు రోజుల క్రితం ఆసుపత్రికి తరలించారు. 1989లో అరెస్ట్ అయినప్పటి నుంచి గల్లార్డో జైలులోనే ఉన్నాడు. "ఎల్ జెఫె డి జెఫెస్" (బాసులకే బాస్), "ఎల్ పద్రినో" (ది గాడ్‌ఫాదర్) అనే బిరుదులతో పిలువబడే గల్లార్డో, ఒకప్పుడు సాధారణ పోలీస్ అధికారిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. 1980లలో గ్యాంగ్‌లార్డ్ కార్టెల్‌ను స్థాపించి, కొకైన్ రవాణాలో తిరుగులేని శక్తిగా ఎదిగాడు. పాబ్లో ఎస్కోబార్‌కు చెందిన మెడెలిన్ కార్టెల్ వంటి కొలంబియన్ డ్రగ్ గ్రూపులతో కీలక ఒప్పందాలు చేసుకుని, అమెరికాకు సరఫరా అయ్యే కొకైన్‌లో సింహభాగాన్ని తన నియంత్రణలో ఉంచుకున్నాడు. అవినీతి ద్వారా రాజకీయ, న్యాయ వ్యవస్థల్లోనూ గల్లార్డో తన ప్రభావాన్ని విస్తరించాడు. అయితే, 1985లో అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డీఈఏ) ఏజెంట్ ఎన్రిక్ "కికీ" కెమరెనాను కిడ్నాప్ చేసి, చిత్రహింసలకు గురిచేసి హత్య చేయడంతో అతడి పతనం ప్రారంభమైంది. ఈ ఘటనపై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరగడంతో అమెరికా, మెక్సికో ప్రభుత్వాలు భారీ వేట ప్రారంభించాయి. ఈ క్రమంలో 1989లో గల్లార్డోను అరెస్ట్ చేశారు. గల్లార్డో మరణంతో మెక్సికో మాదకద్రవ్యాల నేర చరిత్రలో ఒక కీలక అధ్యాయం ముగిసినట్లయింది.

సంపాదకీయం

ఇన్ని గొంతులు మాట్లాడుతున్నాయి, మరి ఒకదాన్నొకటి వింటున్నాయా?



సాహిత్య రంగంలో విభిన్న ధోరణులతో ఒకే కాలంలో ఎన్నో రచనలు వస్తుంటాయి. ఐతే రచనల్లో ఎంత వైవిధ్యం ఉన్నా వాటి మధ్య పరస్పర సంభాషణ జరిగినప్పుడే ఆ వైవిధ్యం అర్థవంతమవుతుంది. ఏ రచయితకు ఆ రచయిత తమ శైలిలో మాత్రమే మునిగిపోతే, వినిపించేది సమిష్టి సాహిత్య స్వరం కాదు, కేవలం గందరగోళ శబ్దం.సాహిత్య రంగంలో విభిన్న ధోరణులతో ఒకే కాలంలో ఎన్నో రచనలు వస్తుంటాయి. ఐతే రచనల్లో ఎంత వైవిధ్యం ఉన్నా వాటి మధ్య పరస్పర సంభాషణ జరిగినప్పుడే ఆ వైవిధ్యం అర్థవంతమవుతుంది. ఏ రచయితకు ఆ రచయిత తమ శైలిలో మాత్రమే మునిగిపోతే, వినిపించేది సమిష్టి సాహిత్య స్వరం కాదు, కేవలం గందరగోళ శబ్దం.ఎన్నో తరాలుగా మాట్లాడలేకపోయినవారు ఇప్పుడు తమ అనుభవాలను చెప్పుకుంటున్నారు. దళిత సామాజిక వర్గం తన అవమానాల కథ చెబుతోంది, తన వర్గం కోల్పోయిన అనేక వెలుగులను అక్షరీకరిస్తున్నది. స్త్రీ తన స్వేచ్ఛా స్వప్నాలను, జీవితం పట్ల తన ఆలోచనలను తానే బలంగా వినిపిస్తోంది. ముస్లిం సోదరుడు తనపై పడుతున్న అనుమానపు చూపును కవిత్వం చేస్తున్నాడు, తన దేశభక్తికి కొలమానాలను తన రాతల ద్వారా నిరూపితం చేస్తున్నాడు. ఆదివాసీ అడవిని కోల్పోయిన బాధను పాట కడుతున్నాడు, చెట్టు ఎండిన చప్పుడును సమాజానికి వినిపిస్తున్నాడు. అగ్రవర్ణ సాహిత్యం కూడా కొత్త పుంతలు తొక్కుతోంది. అది తాను కోరుకోని సంప్రదాయాలను ఎదిరిస్తూ, నిలదీస్తూ సాగడం చూస్తూనే ఉన్నాం. సాహిత్యం అంటే ఇలానే కదా ఉండాలి, లేదంటే అది కొంతమందికే పరిమితమై, సమాజంలో ముప్పావు వంతు మందిని చూడకుండానే సాగిపోయేది.అయితే ఇక్కడే ఒక సమస్య కనపడుతున్నది. మాట్లాడటం నేర్చుకున్న సాహిత్యం, వినడం మర్చిపోయిందేమో అనిపిస్తోంది. నా మాట అందరికీ చేరాలన్న తపనలో, పక్కవారి మాట వినే ఓపిక కొంత తగ్గుతోంది. ఒకరితో ఒకరు సంభాషించుకోవాల్సిన చోట, ఒక సమస్య మీద భిన్నత్వానికి అతీతంగా చర్చ జరగవలసిన చోట, ఎవరి మాట వారు చెప్పి వెళ్లిపోతున్నట్టుగా నేటి సాహిత్యం సాగిపోతోంది. అందరూ మాట్లాడుతున్నారు, కానీ ఆ మాటలు ఒకదాని కొకటి ఎదురుపడటం లేదు, ఒకవేళ ఎదురుపడ్డా ఒకరి భావాలు ఒకరికి అర్థం కావడం లేదు. సభలో ఉన్నవారంతా వక్తలే అయితే, వినడానికి ఎవరు మిగులుతారు? అన్న చందాన అందరూ ఎవరి అస్తిత్వ మూలం నుంచి వారు రాసుకునేవారయ్యారే కానీ ఎదుటి వారి ఆలోచనలను చదివేందుకు, అర్థం చేసుకునేందుకు సుముఖంగా ఉన్నట్టు అనిపించడం లేదు.సాహిత్యం ఇతర మాధ్యమాలకంటే భిన్నమైనది. అది ఒకరి అంతరంగం లోపలికి మరొకరిని తీసుకు వెళ్లగలదు, ఒకరి బాధలోనికి ఇంకొకరిని పరకాయ ప్రవేశం చేయించగలదు. గణాంకాలు ఎంతమంది నిరాశ్రయులయ్యారో చెప్పవచ్చు. కానీ కథ మాత్రం కూడూ గుడ్డా కోల్పోయిన ఒక కుటుంబ మానసిక స్థితిని ప్రపంచానికి వినిపిస్తుంది. వార్త బయట నుంచి చూపిస్తే, కవిత లోపలి నుంచి చూపిస్తుంది. మన కులం కాని, మన ప్రాంతం కాని, మన అనుభవం కాని ఒక జీవితాన్ని కొన్ని పేజీల పాటు మనదిగా జీవించేలా చేయగలగడం సాహిత్యానికి మాత్రమే సాధ్యమైన పని. అలా చూస్తే భిన్నత్వాన్ని కలపడానికి సాహిత్యానికి మించిన దారి మరొకటి లేదు. కానీ ఆ దారిలో కూడా అడ్డంకులు ఎదురవుతూ ఉంటాయి. కొన్నిసార్లు రచనను చదవకముందే రచయిత గురించి తెలుసుకుంటూ-- ఎవరు రాశారు, ఎక్కడ అచ్చయింది, ఏ ఐడెంటిటీ నుంచి వచ్చింది, ఎవరి మద్దతు ఉంది అనే విషయాలు మన చదువును ప్రభావితం చేసేలా చేసుకుంటున్నాం.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కవి సమ్మేళనం

తెహెల్కా న్యూస్ భువనగిరి 16-11-2026.

59వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల సందర్భంగా ఈరోజు మూడవ రోజు జిల్లా కేంద్ర గ్రంథా లయంలో కవి సమ్మేళనం ఘనం గా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షు లు ఎండి అవేస్ చిస్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, ఆత్మ చైర్మన్ ఏ.కృష్ణారెడ్డి,ఎమ్మార్వో సి. జగన్,మున్సిపల్ కమిషనర్ కే.చంద్రప్రకాష్,కో ఆప్షన్ మెంబర్ కౌసర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాల య సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు ఎండి అవేస్ చిస్తి మాట్లాడుతూ...కవి కలం నుండి జాలువారే ప్రతి అక్షరం ఒక కొత్త ఆలోచనకు బీజం వేస్తుంది అని కొనియాడారు. నేటి డిజిటల్ యుగంలో పుస్తక పఠనం తగ్గిపో తున్నతరుణంలో,ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు యువతను మళ్లీ పుస్తకాల వైపు,మాతృభా ష వైపు నడిపిస్తాయని ఆయన ప్రస్తావించారు.అంతేకాకుండా, సమాజాన్ని చైతన్యపరిచే కవు లను సన్మానించుకోవడం మనం దరి బాధ్యత అని ఆయన వివరించారు. ఈ కవి సమ్మేళన కార్యక్రమంలో ప్రముఖ కవులు శెట్టి బాలయ్య, భువనగిరి శ్రీనివాస్,డి. బాలనర సయ్య,ఎం.ఏ.హమీద్,మల్లేశం, డి.శ్యామల,జిట్టా భాస్కర్ రెడ్డి తమ కవితలతో అలరించారు. అలాగే బగాయత్ పాఠశాల విద్యార్థులు ఎస్.వివేకవర్ధన్, సాయి కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్సాహంగా తమ



ప్రదర్శనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోత్నాక్ ప్రమోద్ కుమార్,సుజాయత్ అలీ కౌసర్, బాలేశ్వర్,జంపాల అంజయ్య నక్కినపల్లి నరసింహారావు,శ్యాం కుమార్, శ్రీను గౌడ్,బాలరాజు, అలాగే గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అర్హులైన 802 మంది లబ్ధిదారు లకు నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ

తెహెల్కా న్యూస్ భువనగిరి 16-11-2026.

ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఆలేరు మండలం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన 802 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాలను రాష్ట్ర ప్ర భుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తోందని సమాజంలోని పేదలు,వృద్ధులు, దివ్యాంగులు,ఒంటరి మహిళలు ఇతర అర్హులైన వర్గాలకు అండ గా నిలవడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరైన 802 మంది లబ్ధిదారులకు ఈ మంజూరు పత్రాలు అందించడం సంతోషకరమైన విషయమని, పెన్షన్ ద్వారా లబ్ధిదారులకు ప్రతి నెలా ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారు దివ్యాంగులు, ఒంటరి మహిళ లు మరియు ఆర్థికంగా ఇబ్బందు లు ఎదుర్కొంటున్న నిరుపేదల కు ఈ పెన్షన్లు ఎంతో తోడ్పాటు నందిస్తాయని పేర్కొన్నారు. ప్రజలకుఇచ్చిన హామీలను ఒక్కొ క్కటిగా అమలుచేస్తూ,సంక్షేమం అభివృద్ధిని సమాంతరంగా కొన సాగిస్తున్న



ప్రజాపాలన ప్రభుత్వా నికి ప్రతి ఒక్కరూ అండగా నిల వాలని కోరారు.అర్హులైన ఏ ఒక్క రికీ సంక్షేమ పథకాలు అందకుం డా ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని,ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉంటా నని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్ర తినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ను కాపాడండి

- CSC హెల్త్ టెస్ట్ లు రద్దు చేయాలి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 16-11-2026.

ఎన్నో పోరాటాలు చేసి సాధించు కున్న భవననిర్మాణసంక్షేమబోర్డు ను ప్రభుత్వం నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని సంక్షేమ బోర్డ్ పరిరక్షణ కోసం పోరాటం తీవ్ర తరం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారంభవన నిర్మాణ కార్మి కుల సమస్యలపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై దేవేందర్ రెడ్డి మాట్లాడు తూ.. కోట్ల రూపాయలు ఐటిసి సెంటర్ల నిర్మాణము కోసం రక్త పరీక్షల కోసం సిఎస్సి హెల్త్ సెంటర్ వారికి ఖర్చు చేస్తున్నారనీ అన్నారు.సహజ మరణం,ప్రమా ద మరణాలు ప్రైవేటు ఇన్సూరె న్స్ కంపెనీకి అప్పజెప్పి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు.జులై 20 26 వరకు ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ వారి అగ్రిమెంట్ అయి పోయింది. డెత్ క్లెయిమ్లు లేబర్ డిపార్ట్మెంట్ వారు తీసుకోకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కోట్లాది రూపా యలు ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపె నీకి ధారధాతంచేసిసంక్షేమబోర్డు ను దివాలా తీయించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఆధార్ అప్డేట్ మరియు పేర్లు సరి చేయ డం రెన్యువల్ అప్డేట్ చేసేఅధికా రం ఏఎల్వో కు లేకుండా అన్ని రాష్ట్రా బోర్డు దగ్గర పెట్టుకొని కార్మికులను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి క్లెములు పెండింగ్లో పెడుతూ కార్మికులకు డబ్బులు మంజూరు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మీ సేవల వద్ద దళారి వ్యవస్థ పెరిగిపోయి నిజ మైన కార్మికులకు న్యాయం జర గడం లేదన్నారు.సిఎస్సి ద్వారా నిర్వహించే హెల్త్ టెస్ట్ లు రద్దు చేసి,సంక్షేమ బోర్డులో



కార్మిక సం ఘాలకు ప్రతినిత్యంకల్పించాలనీ 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి పెన్షన్ ఐదువేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నాకు మద్దతు తెలిపిన అనం తరం సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లా డుతూ.. ఖాళీగాఉన్న ఏ ఎల్ ఓ, డి సి ఎల్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్లు నిర్మించాలి,భవననిర్మాణ కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వా లని,కార్మికుల న్యాయమైన డి మాండ్లను ప్రభుత్వంవెంటనే పరి ష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ ఉపా ధ్యక్షులు గనబోయిన వెంకటేష్ కోశాధికారి సామలశోభన్ బాబు నాయకులు చెక్క వెంకటేష్,చిగుళ్ల లింగం,దుబ్బాక సంజీవ, చేరాల లింగయ్య,చేడే సుందర్, ఎర్ర సిమోన్,కొండమడుగు బాలయ్య,జెల్లా వెంకటయ్య,కనగళ్ల శ్రీను, నరేష్, శంకర్, నర్సింహా, యాదయ్య,పోచయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యం లో లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించాలని వినతి పత్రం

తెహెల్కా న్యూస్ భువనగిరి 16-11-2026.

జిల్లా కలెక్ట ర్ కార్యాలయంలో కలెక్టర్ డబుల్ బెడ్రూమ్ లబ్ధిదా రులతో బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యములో కలిసి గత కొన్ని నెలల క్రితం 108 మంది లబ్ధిదా రులను మాత్రమే గృహ ప్రవేశం కు అనుమతించారు. మిగిలిన 336 లబ్ధి దారుల గృహాలను అప్పగించాలని మెమోరండం సమర్పించారు. వారి కోసం 3వారాల క్రితంకూడా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలె క్టర్ ని కలవగా 2 వారాలలో లబ్ధి దారులకు ఇండ్లను అప్పగిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఈరోజు వరకు వారికి ఇవ్వకపోవడం వల న కలెక్టర్ని కలవడం జరిగింది. కలెక్టర్ హౌసింగ్ ్రాణకి మరియు మున్సి పల్ కమిషనర్ కి మీరు ఈవారం లోగా లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించాలని ఆదేశించి లబ్దిదారులకు ఈ వారములోగా తప్పకుండా అప్పగి స్తామని మాట ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అందరూ వెంటనే స్పందించిన కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ ఛైర్మన్ ఏన్నబోయిన ఆంజ నేయులు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకు లు ఇట్టబోయిన గోపాల్,కుశంగుల రాజు, కడారి వినోద్,కౌన్సిలర్స్ నాకోటి



నగేష్,చీమల రాజు,నా యకులు దిడ్డీకాడి భగత్,గుండె బోయిన సురేష్,నిలిగొండ శివ, గుజ్జ పవన్,సుభాష్,నజీమ్,సురే ష్,సైదులు తదితరులు పాల్గొ న్నారు.

శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల కాల మహోత్సవం పూజలు

తెహల్కా న్యూస్ భువనగిరి 16-11-2026.

శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ భు వనగిరి 16/11/26 సోమవారం మండలకాల మహోత్సవం పూజలు చెందావారూ అజయ్ శర్మ వన్నెటి హరినాధ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్ తివారి ఆలయ మండలకాల అర్చ కులు రామాయణం సాయి మణి శర్మల ఆధ్వర్యంలో ప్రారంభిం చారు. ఉదయం5.15 ని.లకు సుప్రభా తం,ప్రభాతసేవ,మంగళవాయి ద్యములతో ప్రారంభించి 5.30 ని.లకు మహాగణపతిహోమము గం.7.30 ని.లకు ఓంకార ధ్వజా రోహణము 7.40ని.లకు గోపూజ,7.50ని.లకు హోమగుండ అవిర్భావము 9.15ని.లకు మహా సుదర్శన హోమము.అన్న ప్రసాద వితర్ణ,అయ్యప్ప స్వాములకు భక్తులకు.1-30 మధ్యాన్నం నుండి 3-00 వరకు.సాయంత్రం5.30 ని.లకు ధ్వజకోడి పూజ,8.30ని లకు ఉదకశాంతి,జపము,మండ లకాల మహాసంకల్పము అష్టో త్తర శతకలశపూజ ఆశీర్వచన ములురాత్రి గం.9.30 ని.లకు పవళింపు సేవ, హరివరాసనము ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవ స్థాపక చైర్మన్ అయిత రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు సెక్రెటరీ దిండి సత్యం ఉపాధ్యక్షు లు గాదె శ్రీనివాస్ చింత రవీంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీకటి మల్ల రాములు గురుస్వామి మరియు సభ్యులు మంచాల ఋషికేష్ పోకల సోమన్న చంద్రశేఖర్ మాజీ చైర్మన్



మంచాల ప్రభాకర్ గణపతి హోమం దాతలు మంచి కొండ వినోద్ రావుల శ్రీధర్ చింతా రవీంద్ర ఈరోజు సుమారుగా 200 మంది అయ్యప్ప స్వాము లు సాములు 100 మంది అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.

బోడుప్పల్ బ్రాహ్మణ భవనంలో కార్తీక వన సమారాధన

- 550 మంది బ్రాహ్మణ బంధువుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు

హైదరాబాద్ : నవంబర్ 16;

అఖిల బ్రాహ్మణ వికాస సమితి, బోడుప్పల్ సాయి భవాని నగర్ బ్రాహ్మణ భవనంలో సమితి అధ్యక్షులు యేలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి నందు కుమార్ జోషి ఆధ్వర్యంలో ఈరోజు కార్తీక వన సమారాధన సమితి పదాధికారుల, బ్రాహ్మణ ప్రముఖుల మరియు పెద్ద సంఖ్యలో వచ్చిన బ్రాహ్మణ బంధువుల మధ్య చాలా అట్టహాసంగా ఉదయం 7.00 గంటలకు రుద్రాభిషేకంతో ప్రారంభమై, కుంకుమార్చన బ్రహ్మశ్రీ గంగు సచ్చిదానంద మూర్తి పర్యవేక్షణలో జరిగిన తదుపరి తీర్థ ప్రసాదములు అందరికి ఇవ్వడం జరిగింది. నృత్య పదర్శన తదుపరి బ్రహ్మశ్రీ డా॥ మరింగంటి లక్ష్మణాచార్యులు గారిచే కార్తీక మాస విశిష్టత గురించి ప్రవచనము చేయండం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చే సమితి కార్యవర్గ పదాధికారులందరికి కండువాలతో సన్మానించడం జరిగింది. అలాగే ముఖ్య అతిథులుగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, బాస్ కన్వీనర్ జనగామ నాగరాజు, టీబీఎస్ఎస్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ రంగారెడ్డి కోశాధికారి రఘునందన్, శ్రీహరి, బాస్ అధికార ప్రతినిధి మంగు రాఘవ రావు, వి. వి. సుబ్బా రావు, వెల్దండ ప్రదీప్ కుమార్, కోఆర్డినేటర్ ఎమ్.



వి. శాస్త్రి, ఆర్. సి. మూర్తి, నందిరాజు లక్ష్మి నారాయణ, బాస్ యువ సెల్ ఇంచార్జి మల్లాది ప్రదీప్ మరియు బ్రాహ్మణ ఐక్య వేదిక అధ్యక్షులు ఎ వి అర్. మూర్తి విచ్చేయడం జరిగింది. సుమారు 550 మంది బ్రాహ్మణ బంధువుల మధ్య ఐకమత్యం, సోదరభావంతో, మహిళామణుల ఆశీర్వాదములతో దిగ్విజయంగా ఈ కార్తీక వన సమారాధాన్ని నిర్వహించి చివరలో వచ్చిన వారందరికీ కమ్మటి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని, ఫోటోగ్రఫీని అందించిన పి ఆర్ ఓ. కె.గురునాథ రావు మరియు ఎలెక్ట్రానిక మీడియా ఇంచార్జి సుబ్బారావు తెలియచేసారు.

చివరకు న్యాయమే గెలిచింది

- ఎన్ని అడ్డంకులు ఎదురైనా, సుందరమైన పార్కును ప్రారంభించిన - ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

ఎల్.బి.నగర్,నవంబర్ 16,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేజ్-1,విశ్వేశ్వరయ్య కాలనీలకు సంయుక్తంగా దాదాపు రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన సుందరమైన పార్కును ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. సుమారు పది సంవత్సరాల క్రితమే ఈ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ, కొందరు వ్యక్తులు ఈ స్థలంలో పార్కు నిర్మించకూడదంటూ కోర్టును ఆశ్రయించి కేసు వేయడంతో పనులు కొంతకాలం నిలిచిపోయాయని తెలిపారు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలా ఈ స్థలంలో పార్కును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ముందుకు సాగామని చెప్పారు. చివరకు అన్ని న్యాయపరమైన అడ్డంకులను అధిగమించి, స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా అత్యంత సుందరమైన పార్కును నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను కొంతకాలం మాత్రమే అడ్డుకోగలరు.. కానీ చివరకు న్యాయమే గెలుస్తుంది అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ప్రజల



అవసరాలే లక్ష్యంగా ఎలాంటి అడ్డంకులు ఎదురైనా అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షులు సత్యం చారి,నాగిరెడ్డి కాలనీవాసులు భూపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, యాదగిరి,కరుణాకర్, ప్రతాప్,ప్రసాద్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి,అమర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

భోళా శంకరుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి.. బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ : నవంబర్ 16 : తెహల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ కొంపల్లి సర్కిల్ పరిధి జయభేరి పార్క్ నందు అన్నపూర్ణ రాజరాజేశ్వర స్వామి దేవాలయం పంచమ వార్షికోత్సవ మహోత్సవానికి బిఆర్ఎస్ ఎల్పీ.విప్. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పవిత్రమైన కార్తీక మాసంలో భక్తులందరిచే పూజలు అందుకుంటున్న ఆ రాజరాజేశ్వర స్వామి దివ్య అనుగ్రహాలు భక్తులందరిపై సంపూర్ణంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మధుసూదన్ రావు, గోపాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దుర్గారావు, గోపాల్ రెడ్డి, సాయిబాబా, రాజా వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బిరాదర్, నరేష్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, సాయిబాబా రాజు, ఎక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు పందిరి



యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కు భారీ షాక్..! కాంగ్రెస్ లోకి మాజీ వార్డు మెంబర్

తెహల్కా న్యూస్ నవంబర్ 16

మండలంలో అనాజీపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.గ్రామ 10వ వార్డు మాజీ వార్డు మెంబర్ మెరుగు సుజాత బీఆర్ఎస్ పార్టీని వీడి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూ ముల సురేష్ రావు ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ అనుముల పూరి నాగయ్య ఆధ్వర్యంలో ఆమెకు మూడు రంగుల కండవా కప్పి ఆమెను కాంగ్రెస్ పార్టీలో కి సాదరంగా ఆహ్వానించినారు .ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, గృహలక్ష్మి, మహాలక్ష్మి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితురాలై కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నూకల స్వప్న అనుమల పూరి రాజీవ్ కొండా రమేష్ యరకచర్ల సునీత కాంగ్రెస్



పార్టీ నాయకులు దాసరి మట్టయ్య మెరుగు లచ్చయ్య చెన్ను జయమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యు జి డి పైప్‌లైన్ పనులను పనులను పరిశీలించిన అరేకపూడి గాంధీ



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 16

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్ డివిజన్, ప్రగతినగర్ - 1లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జి డి) పైప్‌లైన్ పనులను క్షేత్రస్థాయిలో స్థానిక శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్ర కాంతరావు పరిశీలించడం జరిగింది. పనుల నాణ్యతను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు గాంధీ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విష్ణు, జనరల్ సెక్రటరీ శంకర్, సీనియర్ నాయకులు ఎల్లమ్మ నాయుడు, శివ, తిరుపతి, యాదగిరి, రవి, విటల్ నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

బిఎన్ తిమ్మాపురం పునరావాస నూతన గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి.



తెహల్కా న్యూస్ భువనగిరి 16-11-2026.

బిఎన్ తిమ్మాపురం పునరావాస ఆర్ అండ్ ఆర్ కాలనీలో జరుగు తున్న అభివృద్ధి పనులను మన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్‌రెడ్డి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ... భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆర్ అండ్ ఆర్ కాలనీ అభివృద్ధి నిధులుసాధించి వారి ఆధ్వర్యం లో నూతన గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని,అభి వృద్ధి పనుల విషయంలో, ముక్యంగా విద్యార్థులు చదువుకునే పాఠశాల భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల, హాస్పిటల్ వంటినిర్మాణాలలో కచ్చితంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు కొనసాగించాలని కోరారు. అభివృద్ధి పనుల విషయం లో మీకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందు లు కలిగిన వెంటనే తనను సం ప్రదించాలని కోరారు. సాధ్యమైనంత తొందరలో నూత న గ్రామాన్ని అన్ని రకాలుగా మౌ లిక సదుపాయాలుకల్పించి అభి వృద్ధి చేసి గ్రామ ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొన్నారు.

బల్వీర్ భక్త సమాజ దేవాలయం చైర్మన్



(హైదరాబాద్ నంబరు 16 తెహల్కా న్యూస్)

తెలంగాణ యూత్ కాంగ్రెస్ కమిటీ లింగ్విస్టిక్ మైనారిటీ సెల్ చైర్మన్ మురళీ మోహన్ అశోక్ సింగ్ హనుమంతుడు, శివుడు, దుర్గామాత మరియు కాళికా మాత పూజలు నిర్వహించారు, ఆలయ ప్రాంగణంలో హారతి, దర్శనం, ప్రసాదం మరియు ఆలయ ప్రాంగణంలో "అన్నకూట్ ప్రసాదం" పంపిణీ చేశారు. హుస్సేనీ ఆలం, పాత కబుతార్ ఖానా, హైదరాబాద్. వందలాది మంది భక్తులు పైన పూజలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో "అన్నకూట్ ప్రసాద్" తీసుకున్నారు. ఇతరులు ప్రవీణ్ చోక్తా, రమణ్ రాజ్ మెహ్రా, రాధికా మెహ్రా, అనిల్, నవీన్ కుమార్, రమేష్, సంజీవ్ కుమార్ తదితరులు.

లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

కుత్బుల్లాపూర్ : నవంబర్ 16 : తెహల్క న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బాధితులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ద్వారా శస్త్రచికిత్సలు, వైద్య చికిత్సల నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాలు (చెక్కులు) అందజేశారు. సీఎంర్ఫ్ ద్వారా ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారుల వివరాలు:

1. బుల్లె ఐలయ్య గారు రూ. 60,000, 2. గొల్ల మల్లేష్ గారు -- రూ. 30,000, 3. ఎస్. రవి బాబు రూ. 45,000, 4. కాసారానేని శేషగిరి రావు రూ. 60,000, 5. నూర్ మహమ్మద్ రూ. 40,000, 6. మహమ్మద్ యాకుబీ గారు -- రూ. 51,000, మొత్తం మంజూరైన ఆర్థిక సహాయం: రూ. 2,86,000.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్సలు పొందలేని నిరుపేదలకు ఈ పథకం ఎంతో



ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమం, ఆరోగ్య భద్రతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డీసీసీ సెక్రటరీ పండరి రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మా రెడ్డి, రషీద్, ప్రసన్న కుమార్, డప్పు నరేందర్, మహమ్మద్ గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.


బంగారం ధరలు

manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,36,900 10gms
22 kt ₹ 1,25,400 10gms
SILVER ₹ 1,76,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన బోయపల్లి సాయిరాం గౌడ్

- గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా వీరన్నగుట్ట శివాలయం వద్ద మొక్కలు నాటిన హరితసేన నాయకులు

తెహెల్కా న్యూస్ హైదరాబాద్: నవంబర్ 16:

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా, హరితసేన గోల్నాక డివిజన్ అధ్యక్షులు ఎలుక సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో బోయపల్లి సాయిరాం గౌడ్ తన పుట్టినరోజును పురస్కరించుకొని గోల్నాక డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట శివాలయం వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిరాం గౌడ్ మాట్లాడుతూ.. పుట్టినరోజు వేడుకలను కేవలం వ్యక్తిగత సంబరాలకే పరిమితం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే విధంగా మొక్కలు నాటడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, ఇతర శుభకార్యాల సందర్భంగా కనీసం ఒక మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గత తొమ్మిదేళ్లుగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా కోట్లాది మొక్కలు నాటిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించేందుకు విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇప్పటివరకు 25 కోట్లకు పైగా మొక్కలు నాటేలా ప్రజల్లో పర్యావరణ చైతన్యం తీసుకువచ్చిన ఆయన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమంలో తనను కూడా భాగస్వామిని చేసిన జోగినపల్లి సంతోష్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా అంబర్‌పేట హరితసేన నియోజకవర్గ అధ్యక్షులు నిరంజన్ పూలే సహకారంతో పాటు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.కె. బాబన్న, రెడ్డపాక రామన్న, బాగ్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షురాలు బండారి పద్మజా ముదిరాజ్, నల్లకుంట డివిజన్ అధ్యక్షురాలు పాటూరి స్వప్న మురళీధర్, హరితసేన సభ్యురాలు రేవతి,



వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంద భిక్షపతి యాదవ్, నల్గొండ నరేందర్, నిమ్మల యాదగిరి, జూపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికీ సాయిరాం గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ఫిల్లింగ్ స్టేషన్లను పరిశీలించిన జలమండలి జేఎండీ





- దుర్గం చెరువు, ఖాజాగూడ ఎస్టీపీల్లో జేఎండీ మయాంక్ మిట్టల్ తనిఖీలు
- శుద్ధి జలాల సరఫరా పెంచాలని ఆదేశం

తెహెల్కా న్యూస్ హైదరాబాద్:

జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సోమవారం దుర్గం చెరువు, ఖాజాగూడ మురుగునీటి శుద్ధి కేంద్రాలను (ఎస్టీపీలు) సందర్శించి గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ఫిల్లింగ్ స్టేషన్ల నిర్వహణను పరిశీలించారు. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన నీటి పరిమాణం, ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యకు సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఫిల్లింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఫ్లో మీటర్ల పనితీరును పరిశీలించి శుద్ధి చేసిన నీటి సరఫరా పరిమాణాన్ని మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. దుర్గం చెరువు ఎస్టీపీలో ఏర్పాటు చేసిన డిజిటల్ డిస్‌ప్లే బోర్డులో ప్రదర్శిస్తున్న శుద్ధి జలాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత ప్రమాణాలను పాటించాలని సూచించారు. తాగునీటి సంరక్షణలో భాగంగా నిర్మాణాలు, గార్డెనింగ్, ఇతర తాగేతర అవసరాలకు గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు.

ఘట్‌కేసర్‌లో కొత్త చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ





- లబ్ధిదారులకు అందజేసిన ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

తెహెల్కా న్యూస్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్: కొత్తగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కలిసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఆరు ఏడు ఏళ్లుగా పెన్షన్ ఆగిపోయిందని, ఇప్పటికైనా ఇస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. పెన్షన్ ఎవరు ఇచ్చినా అవి ప్రజలు కట్టిన పన్నుల పైసలేనని, ఎవరి ఇంట్లో నుంచి ఇవ్వరని అన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం 105 కోట్ల రూపాయల జీవో కేంద్ర ప్రభుత్వం నుంచి తెచ్చానని, ఎవరు తెచ్చినా అవి ప్రజల పైసలేనని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇంకా మిగిలి ఉన్నాయని, వాటిని స్థానికులకే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. పెన్షన్ అందుకుంటున్న ఆడబిడ్డలకు, వికలాంగులకు శుభాకాంక్షలు తెలిపారు.

కూకట్‌పల్లి ఏసీపీ ఇ. రవికిరణ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణ బీసీ వికాస్ సమితి సభ్యులు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 16

కూకట్ పల్లి ఏసీపీ ఇ. రవికిరణ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన తెలంగాణా బీసీ వికాస్ సమితి అధ్యక్షులు భాశెట్టి నర్సింగరావు మరియు బీసీ వికాస్ సమితి సైబారాబాద్ అధ్యక్షులు చిలక ప్రకాశముదిరాజ్, నూతనంగా ఎన్నికైన బీసీ వికాస్ సమితి మూసాపేట్ అధ్యక్షరాలు కందుకూరు హారతి, ఏసీపీ ని షాల్వాతో సత్కరిచడం జరిగింది, ఈకార్యక్రమంలో పాల్గొన్న బీసీ వికాస్ సమితి ఉపాధ్యక్షులు గోకర్ల లక్ష్మి నారాయణ, రవీందరుగౌడ్, సూర్యనారాయణ, ఎంపీ స్వామి, శ్రీమతి అరుణ, పుష్పలీల మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు దిశగా ముందడుగు!



కుత్బుల్లాపూర్ : నవంబర్ 16 : తెహల్క న్యూస్

కుత్బుల్లాపూర్ సుచిత్ర సమీపంలోని వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ గన్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పై వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రెండు రోజుల్లోగా ఎస్టిమేట్ తయారుచేసి, సంబంధిత ఫైల్‌ను సమర్పించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యం యువత ఫిట్‌నెస్ మరియు వృద్ధుల శారీరక దృఢత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఎన్‌క్లేవ్ కాలనీ జనరల్ సెక్రటరీ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రమణరావు , చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇప్పల గూడెం గ్రామంలో బొబ్బల సత్తిరెడ్డి తండ్రి బిక్షం రెడ్డి కుటుంబానికి

-గ్రామ ప్రజలందరూ ఆర్థిక సాయం.



తెహెల్కా న్యూస్ నవంబర్ 16 కేతేపల్లి ప్రతినిధి.

కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామంలో గత కొద్ది రోజులుగా బొబ్బల సత్తిరెడ్డి కి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎడమ చేయి తీసివేయడం జరిగింది. వారి కుటుంబ పరిస్థితులను గుర్తించి వారి వార్డు మెంబర్ అయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేకల శ్రీహరి. గ్రామ ప్రజలకు ఈ విషయం తెలియపరచగా గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్పందించి. కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా వారి కుటుంబానికి అండగా నిలబడుతూ 45 వేల 200. వందల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తూ మానవత్వం చాటుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వాచ్‌మెన్ మృతి.

ఎల్.బి.నగర్,నవంబర్ 16,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన వృద్ధుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తట్టిఅన్నారం రాఘవేంద్ర కాలనీకి చెందిన గట్టిగుండ్ల లెవిన్ (32) ఫిర్యాదు మేరకు, అతని తండ్రి గట్టిగుండ్ల సైదులు (60) వృత్తిరీత్యా వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. నాగోల్‌లోని జివిఆర్ కాలనీలో నివాసము ంటున్న సైదులు ఈ నెల 16వ తేదీ అర్ధరాత్రి సుమారు 12:45 గంటల సమయంలో తన హోండా షైన్ ఎస్పీ మోటార్ సైకిల్‌పై బండ్లగూడ బస్ డిపో రోడ్డు మీదుగా జివిఆర్ కాలనీ వైపు వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సైదులు కిందపడటంతో కుడి కంటికి తీవ్ర గాయమై, ఎడమ కాలుకు ఫ్రాక్చర్ అయింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ద్వారా అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు ఉదయం 11:56 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు గట్టిగుండ్ల లెవిన్ నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం ఆచూకీ కోసం పోలీసులు విచారణ చేపట్టారు.

తట్టిఅన్నారంలో వ్యక్తి ఆత్మహత్య.. చికిత్స పొందుతూ మృతి.

ఎల్.బి.నగర్,నవంబర్ 16,తేహేల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



తట్టిఅన్నారం ప్రాంతంలో ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంసీహెచ్ కాలనీకి చెందిన గుండ గోని సైదులు (50), వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్. ఇతని తమ్ముడు గుండగోని జానకిరాములు (43), వృత్తిరీత్యా ఎలక్ట్రీషియన్, సత్యనగర్,చైతన్యపురిలో నివాసం ఉంటున్నాడు. జానకిరాములు కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు చైతన్యపురి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నెంబర్ 1304/2026 నమోదు చేశారు. ఈ క్రమంలో 11-11-2026న ఉదయం సుమారు 05:30 గంటల సమయంలో తట్టిఅన్నారం ప్రాంతంలో జానకిరాములు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నట్లు సమాచారం. వెంటనే అతడిని 108 అంబులెన్స్ ద్వారా గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మరో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ 15-11-2026న ఉదయం 08:10 గంటల సమయంలో మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు గుండగోని సైదులు 16-11-2026న నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీస్ అధికారి నీ అంటూ రూ.55 వేల ఆన్‌లైన్ మోసం.నింది తుడి అరెస్ట్.

తెహల్కా న్యూస్ భువనగిరి 16-11-2026.



రామన్నపేటపోలీస్ స్టేషన్ పరిధి లో పోలీస్ అధికారిగాపరిచయం చేసుకుని ఒక వ్యక్తిని నమ్మించి రూ.55,000/- ఆన్‌లైన్ ద్వారా మోసం చేసిన ఘటనలో పోలీసు లు కేసు నమోదు చేసి నిందితు డిని అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే 14.11.2026 న ఉదయం సుమారు 10 గంటల సమయంలో బాధితుడు గంట్ల రవీందర్ రెడ్డికి నిందితుడు తాకూరి మల్లేష్ అలియాస్ శ్రీని వాసరావు, ఒక మొబైల్ నంబర్ ద్వారా ఫోన్ చేసి తాను రామన్న పేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పె క్టర్‌గా పరిచయం చేసుకున్నాడు పోలీస్ అధికారిగా నటిస్తూ బాధితుడి నమ్మకాన్ని సంపాదించి, పోలీస్ కానిస్టేబుల్ డ్రైవర్ ద్వారా నగదు అందజేస్తానని నమ్మ బలికాడు దీంతో నిందితుడి మా టలు నమ్మిన బాధితుడు ఫోన్‌పే ద్వారా వివిధ మొబైల్ నంబర్లకు మొత్తం రూ.55,000/- బదిలీ చేశాడు. అనంతరం మోసపోయి నట్లు గుర్తించిన బాధితుడు పోలీ సులను ఆశ్రయించడంతో రామ న్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో నిందితుడు శ్రీని వాసరావును అరెస్టు చేసినట్లు రామన్నపేట ఎస్ఎచ్ఓ జి. సతీష్ తెలిపారు.

ప్రజలకు పోలీసుల సూచన.

ఎవరైనా పోలీస్ అధికారులమని ఫోన్ చేసి డబ్బులు అడిగితే నమ్మవద్దు,గుర్తుతెలియని వ్యక్తు లకు ఫోన్‌పే,గూగుల్‌పే లేదా ఇత ర ఆన్‌లైన్ మార్గాల ద్వారా డబ్బులు పంపవద్దు,పోలీస్ అధి కారులపేరుతో డబ్బులు డిమాం డ్ చేసే వ్యక్తుల వివరాలను వెం టనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలి.

రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికారి పై అక్రమ ఆస్తుల కేసు నమోదు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పని చేస్తున్న శ్రీమతి గుండు వాణి, తన సర్వీసు కాలంలో అవినీతి మార్గాల ద్వారా అక్రమ ఆస్తులను కూడగట్టు కున్నట్లు ఆరోపణలు రావడంతో, 'సిటీ రేంజ్-2' విభాగం ఆమెపై కేసు నమోదు చేసింది. ఇది 'ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988' (2018 సవరణ చట్టం ప్రకారం) సెక్షన్ 13(1)(ఎ) మరియు 13(2) కింద శిక్షార్హమైన నేరం కావడంతో, 16.11.2026న ఆమె నివాసం, కార్యాలయం మరియు ఆమె బంధువులు, సన్నిహితులు, బినామీలకు చెందిన మొత్తం 8 ప్రాంతాల్లో ప్రాథమిక సోదాలు నిర్వహిం చారు. ఈ సోదాల్లో స్థిరాస్తులకు సంబంధించిన పలు పత్రాలు లభ్యమయ్యాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి: (1) మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్లలో 283.11 చదరపు గజాల స్థలం మరియు జనగామ జిల్లా, పాలకుర్తిలో 424 చదరపు గజాల స్థలం (మొత్తం విలువ రూ. 87,67,000/-); (2) రంగా రెడ్డి జిల్లా, అత్తాపూర్‌లో ఒక నివాస ఫ్లాట్ (విలువ రూ. 63,00,000/-); (3) రంగారెడ్డి జిల్లా, అత్తా పూర్‌లో ఒక నివాస భవనం (GG2 అంతస్తులు, సుమారు విలువ రూ. 2,45,00,000/-); మరియు (4) మహబూబ్‌నగర్ జిల్లా, కోయిల్‌కొండ మండలం లో 1 ఎకరం 10 గుంటల వ్యవసాయ భూమి (విలువ రూ. 29,70,000/-). పైన పేర్కొన్న ఆస్తుల మార్కెట్ విలువ, అధికారికంగా లెక్కించిన విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అంతేకాకుండా, కింది చరాస్తులు మరియు పెట్టు బడులు కూడా కనుగొనబడ్డాయి: (5) రూ. 5,47,500/- నగదు; (6) మహబూబ్‌నగర్‌లోని 'తుల్జా భవాని వైన్స్'లో రూ. 50,00,000/- పెట్టుబడి; (7) షేర్లలో రూ. 1,30,00,000/- పెట్టుబడి; (8) బ్యాంకు ఖాతాల్లో రూ. 7,97,238/- నిల్వలు; (9) సుమారు 175.1 గ్రాముల బరువున్న, రూ. 2,54,000/- విలువైన బంగారు ఆభరణాలు; (10) వాహనాలు - వీటిలో రూ. 48,00,000/- విలువైన రెండు నాలుగు చక్రాల వాహనాలు (మహీంద్రా XUV700 మరియు హ్యుందాయ్ క్రెటా) మరియు రూ. 2,00,000/- విలువైన రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నాయి (మొత్తం విలువ రూ. 50,00,000/-); (11) రూ. 5,10,000/- విలువైన గృహోపకరణాలు. దీనికి ముందు, 30.09.2026న, 'ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్, 1988' (2018 సవరణతో) సెక్షన్ 7 కింద, సంబంధిత అధికారిపై కేసు (జతీ. చీశీ. 29/RCT-CR2/2026) నమోదు చేయబడింది. ఈ కేసులో, సదరు అధికారి మొయినా బాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నప్పుడు, రూ. 75,000/- లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.

మాదిగ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎంఎస్ఎఫ్ కృషి - ఎర్ర నవీన్ కుమార్

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 16ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మహేశ్వరం పాలిటెక్నిక్ కళాశాలలో మాదిగ విద్యార్థుల చైతన్య సమావేశం నిర్వహించి నూతన ఎంఎస్ఎఫ్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎంఎస్ఎఫ్ కో-ఇన్‌చార్జి ఎర్ర నవీన్ కుమార్ మాదిగ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాదిగ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎంఎస్ఎఫ్ వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారానే విద్యార్థులు ఉద్యోగ, రాజకీయ, సామాజిక తదితర అన్ని రంగాల్లో రాణించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందిం చుకోవాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీ వివరాలు:

అధ్యక్షులు:ఎం.తేజ మాదిగ, అధికార ప్రతినిధి: వి. వైష్ణవి మాదిగ, ఉపాధ్యక్షులు :ఎస్.భార్గవ్ మాదిగ,ప్రధాన కార్యదర్శి: ఎల్.శ్రావ్య మాదిగ, ఉపాధ్యక్షులు: ఎస్.చరణ్ మాదిగ, కోశాధికారి:బి.ప్రవీణ్ మాదిగ, సభ్యులు: టి.రాకేష్ మాదిగ, జి.వర్ష మాదిగ, ఉపాధ్యక్షులు: కె. హన్సిక మాదిగ,కె.ప్రణీత మాదిగ. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఉపాధ్యక్షులు పెండ్యాల వంశీ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

-పథకాల అమలుకు అర్హతే ప్రామాణికం

-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

తెహల్కా న్యూస్ ప్రతినిధి నవంబర్ 16 :





ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన చేయూత ఆసరా పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, హాజీపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్ లతో కలిసి హాజరై లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా, అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి ప్రయోజనాలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులు, ఫైలేరియా, తలసేమియా, సికిల్ సెల్, హీమోఫీలియా వ్యాధిగ్రస్తులు తదితర అర్హులైన వర్గాలకు సంతృప్త స్థాయి ప్రాతిపదికన కొత్తగా ఆసరా పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 10 వేల మందికి పైగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని, మంజూరైన పెన్షన్లకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలు డిసెంబర్ నుండి లబ్ధిదారులకు అందే అవకాశం ఉందని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి కొన్ని దరఖాస్తులను పరిశీలన నిమిత్తం పెండింగ్‌లో ఉంచడం జరిగిందని, దివ్యాంగుల పెన్షన్లకు సంబంధించి సదరం సర్టిఫికెట్ సమర్పించిన అనంతరం అర్హతను పరిశీలించి పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైద్య మండలి మార్గదర్శకాల ప్రకారం 40 శాతం, అంతకంటే ఎక్కువ దివ్యాంగత్వం ఉన్నవారికి మాత్రమే సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారని తెలిపారు. ప్రభుత్వం అందించే పెన్షన్‌తో పాటు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు, రైల్వే ప్రయాణ రాయితీలు తదితర ప్రయోజనాలు కూడా దివ్యాంగులకు వర్తిస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అర్హత లేని వారు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించడం, దివ్యాంగత్వ శాతాన్ని మార్చేందుకు ప్రయత్నించడం చేయరాదని, గతంలో దివ్యాంగుల కోటాలో ఉద్యోగాలు పొందిన వారి ధ్రువపత్రాలను తిరిగి వైద్య పరీక్షల ద్వారా పరిశీలించగా, కొంతమందికి నిర్దేశిత దివ్యాంగత్వ శాతం లేదని గుర్తించడం జరిగిందని, తప్పుడు ధ్రువపత్రాల జారీకి బాధ్యులైన వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హతే ప్రధాన ప్రామాణికమని, అర్హులైన వారికి తప్పనిసరిగా ప్రయోజనాలు అందేలా చూడాలని, అనర్హులకు ఎట్టి పరిస్థితులలోనూ పథకాలు మంజూరు చేయరాదని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తదితర పథకాల అమలులో కూడా ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అర్హత ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్నవారు సంబంధిత పథకాలకు అనర్హులవుతారని వివరించారు. అర్హత ఉన్నప్పటికీ ఏ కారణం చేతనైనా పెన్షన్,ఇతర సంక్షేమ పథకాలు అందని వారు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అక్టోబర్ 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత సాధించేందుకు వయస్సు తదితర వివరాలలో తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ ప్రయోజనాలు కోల్పోవడమే కాకుండా, సంబంధిత వ్యక్తులు, ధ్రువీకరించిన అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. ప్రజలకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభిస్తోందని, ఈ నెల 19వ తేదీ నుండి అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులో నమోదైన 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తులకు ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల బీమా రక్షణ కల్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ నామినీల వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు సంక్షేమ పథకాల అమలులో ఎదురయ్యే సమస్యలను ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. మొత్తం 2 వేల 509 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేయగా, అందులో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2 వేల 261 మందికి, హాజీపూర్ మండల పరిధిలో 248 మందికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

“నువ్వు చనిపోతే ఈ బాధ తప్పుతుంది”.. జే పురీపై ఆగ్రహంతో నోరుపారేసుకున్న హువాంగ్



ఎన్విడియా మాజీ సీఈఓ జెన్సన్ హువాంగ్ ఓ సమావేశంలో భారత సంతతికి చెందిన సీనియర్ ఎగ్జిక్యూటివ్ జే పురీపై తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు వచ్చిన కథనాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. 30 మందికి పైగా ఉన్నతాధికారులు పాల్గొన్న సమావేశంలో పురీని ఉద్దేశించి హువాంగ్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ‘న్యూయార్క్ పోస్ట్’ కథనం పేర్కొంది. దీంతో అసలు జే పురీ ఎవరు? ఎన్విడియాలో ఆయన ఏ బాధ్యతలు నిర్వహించారు? అనే ఆసక్తి నెలకొంది. ఎన్విడియాలో 2 దశాబ్దాల ప్రస్థానం జే పురీ సుదీర్ఘ అనుభవం ఉన్న టెక్నాలజీ రంగ నిపుణుడు. 2005లో ఎన్విడియాలో చేరిన ఆయన.. తొలుత ప్రపంచ వ్యాప్త విక్రయాల విభాగానికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత సంస్థలో ఎదుగుతూ వరల్డ్‌వైడ్ ఫీల్డ్ ఆపరేషన్స్ విభాగానికి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ స్థాయికి చేరుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్విడియా విక్రయాలు, వ్యాపార అభివృద్ధి, కస్టమర్లతో సంబంధాలు, ఫీల్డ్ కార్యకలాపాలను పర్యవేక్షించడం ఆయన బాధ్యతల్లో భాగం. సంస్థ వాణిజ్య కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించారు. 2026 ఆగస్టులో ఆ ఎగ్జిక్యూటివ్ పదవి నుంచి తప్పుకొని సీనియర్ అడ్వైజర్ బాధ్యతలు చేపట్టారు. ఎన్విడియాకు ముందు సన్ మైక్రోసిస్టమ్స్‌లో.. ఎన్విడియాలో చేరకముందు జే పురీ 22 ఏళ్ల పాటు సన్ మైక్రోసిస్టమ్స్‌లో పనిచేశారు. అక్కడ విక్రయాలు, మార్కెటింగ్, జనరల్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో పలు కీలక పదవులు నిర్వహించారు.

తక్కువ ఈఎంఐ చూసి వెహికల్ కొంటున్నారా? ఈ ఖర్చుల గురించి తెలుసా?



కొత్త కారు లేదా బైక్ కొనాలనే ఆలోచన వచ్చినప్పుడు చాలామంది ముందుగా చూసేది నెలవారీ ఈఎంఐ ఎంత ఉంటుందని. తక్కువ ఉంటే చాలు.. వాహనం కొనేయొచ్చని భావిస్తుంటారు. కానీ వాహన రుణం తీసుకోవడంలో అసలు లెక్కలు ఈఎంఐతోనే పూర్తికావు. డౌన్‌పేమెంట్, రిజిస్ట్రేషన్, బీమా, ఇంధనం, నిర్వహణ ఖర్చులు కూడా జేబుపై ప్రభావం చూపుతాయి. అంతేకాదు.. ఆదాయం తగ్గినా, అనుకోని ఖర్చులు ఎదురైనా రుణ వాయిదాలు చెల్లించగలమా? అన్నది ముందే అంచనా వేసుకోవాలి. తొలిసారి వాహన రుణం తీసుకునేవారు ఆరు కీలక విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. 1. ఈఎంఐ మాత్రమే వాహనం ఖర్చు కాదు. వాహనం కొనుగోలు చేయడానికి డౌన్‌పేమెంట్‌తో పాటు రిజిస్ట్రేషన్, పన్నులు, బీమా కోసం డబ్బు అవసరం. రోడ్డుపైకి వచ్చిన తర్వాత ఇంధనం, సర్వీసింగ్, టైర్లు, మరమ్మతుల రూపంలో అదనపు ఖర్చులు ఉంటాయి. కాబట్టి రుణం ఎంత తీసుకోవాలనే నిర్ణయానికి ముందు వాహన నిర్వహణ సహా మొత్తం ఖర్చును లెక్కించాలి. . రుణం మంజూరైతే చెల్లించగలమని కాదు బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ రుణం మంజూరు చేసిందంటే దాన్ని సులభంగా తిరిగి చెల్లించగలమని అర్థం కాదు. వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగం కోల్పోవడం, ఆదాయం తగ్గడం వంటి పరిణామాలు వాయిదాల చెల్లింపుపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా వాణిజ్య వాహనాల యజమానులకు ఈ ముప్పు ఎక్కువ. వర్షాకాలంలో ట్రిప్పులు తగ్గడం, ఇంధన ధరలు పెరగడం, సరకు రవాణా చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల ఆదాయం తగ్గొచ్చు. అందుకే కనీసం మూడు నెలల ఈఎంఐలకు సరిపడా మొత్తాన్ని అత్యవసర నిధిగా ఉంచుకోవాలి. తక్కువ ఈఎంఐ అంటే తక్కువ ఖర్చు కాదు నెలవారీ వాయిదా తగ్గుతుందని రుణ కాలపరిమితిని పెంచుకుంటే మొత్తం చెల్లించే వడ్డీ పెరుగుతుంది. ప్రాసెసింగ్ ఫీజులు, రుణంతో కలిపి ఇచ్చే బీమా కూడా ఖర్చును పెంచుతాయి. అందువల్ల తక్కువ ఈఎంఐని మాత్రమే చూసి రుణాన్ని ఎంచుకోవద్దు. అన్ని ఖర్చులతో కూడిన వార్షిక శాతం రేటు (ఏపీఆర్) ఆధారంగా వివిధ రుణాలను పోల్చాలి.

టీవీఎస్ గ్రూప్‌లో ఆస్తి వివాదం
సమాన వాటా కోరుతూ వేణు శ్రీనివాసన్‌కు కుమార్తె లక్ష్మి నోటీసులు



దిగ్గజ వ్యాపార సంస్థ టీవీఎస్ గ్రూప్‌లోని వేణు శ్రీనివాసన్ కుటుంబంలో అంతర్గత ఆస్తి వివాదం తెరపైకి వచ్చింది. ఉమ్మడి కుటుంబ ఆస్తులను చట్టబద్ధంగా విభజించి, తనకు రావాల్సిన సమాన వాటాను ఇవ్వాలని కోరుతూ ఆయన కుమార్తె లక్ష్మీ వేణు లీగల్ నోటీసు పంపారు. టీవీఎస్ మోటార్ కంపెనీ చైర్మన్ ఎమెరిటస్ వేణు శ్రీనివాసన్‌కు ఆమె ఈ విభజన నోటీసును అందజేశారు.ఏఎన్ఐ కథనం ప్రకారం... హిందూ వారసత్వ చట్టం 1956 (2005 సవరణ) ప్రకారం కుమార్తెగా తనకు ఉమ్మడి కుటుంబ ఆస్తిలో సమాన హక్కు ఉందని లక్ష్మీ వేణు స్పష్టం చేశారు. కుటుంబ పెద్దగా తండ్రి వేణు శ్రీనివాసన్ తన బాధ్యతలను నిర్వర్తించి, న్యాయమైన రీతిలో ఆస్తుల విభజన చేపట్టాలని ఆమె కోరారు. 2020లో టీవీఎస్ గ్రూప్‌లో కుదిరిన విస్తృత కుటుంబ ఒప్పందం ద్వారా వీఎస్ ట్రస్ట్, ఇతర హోల్డింగ్ సంస్థల పరిధిలోకి వచ్చిన ఆస్తులను ఆమె ఈ నోటీసులో ప్రస్తావించారు. వీటిలో టీవీఎస్ హోల్డింగ్స్, టీవీఎస్ మోటార్ కంపెనీ, టీవీఎస్ క్రెడిట్ సర్వీసెస్, సుందరం-క్లేటన్ సంస్థల్లోని వాటాలు ఉన్నాయి.2020 నాటి ఒప్పందం అనేది కేవలం గ్రూప్ పరమైనదేనని, తమ కుటుంబం లోపల ఎలాంటి అంతర్గత ఆస్తి పంపకాలు జరగలేదని లక్ష్మి పేర్కొన్నారు. వ్యాపారాల నిర్వహణ లేదా నియంత్రణ అధికారం ఉన్నంత మాత్రాన అది పూర్తి యాజమాన్య హక్కు కాబోదని ఆమె స్పష్టం చేశారు. ప్రయోజనాలన్నీ తన సోదరుడు సుదర్శన్ వేణుకే దక్కేలా చేశారని, తనను ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారని ఆమె ఆరోపించారు. పితృస్వామ్య భావాలతోనో లేదా ఏకపక్ష కార్పొరేట్ నిర్ణయాలతోనో కుమార్తెల చట్టబద్ధమైన హక్కులను కాలరాయలేరని ఆమె స్పష్టం చేశారు. కాగా, లక్ష్మీ వేణు లేవనెత్తిన ఈ డిమాండ్‌కు ఆమె తల్లి మల్లికా శ్రీనివాసన్ కూడా పూర్తి మద్దతు ప్రకటించడంతో ఈ వివాదం కార్పొరేట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

జయ్ షా : ఐసీసీ చైర్మన్‌గా మరోసారి జై షా.. ఏకగ్రీవంగా ఎన్నిక

(హైదరాబాద్ నవంబర్ 16 తెహెల్క న్యూస్ ప్రతినిధి సాగర్)



ఐసీసీ చైర్మన్‌గా జై షా మరోసారి ఎన్నికయ్యారు. నవంబర్ 16న ఐసీసీ బోర్డు ఆయనను రెండోసారి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రకటించింది. 2024 డిసెంబర్ 1న తొలిసారి బాధ్యతలు చేపట్టిన జై షా, క్రికెట్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడం, మహిళల క్రికెట్‌కు ప్రోత్సాహం, టెస్టు ఫార్మాట్‌కు ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలపై దృష్టి పెట్టారు. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్‌గా జై షా మరోసారి ఎన్నికయ్యారు. రెండోసారి కూడా ఆయన ఏకగ్రీవంగా ఈ పదవికి ఎంపికయ్యారు. నవంబర్ 16న ఐసీసీ బోర్డు ఈ విషయాన్ని ప్రకటించింది. దీంతో అంతర్జాతీయ క్రికెట్ పరిపాలనలో జై షా నాయకత్వం కొనసాగనుంది. అయితే కొత్త పదవీకాలం ఎప్పటి నుంచి ప్రారంభమవుతుంది, ఎంతకాలం ఉంటుంది అనే పూర్తి వివరాలు మాత్రం ఇంకా వెల్లడికాలేదు. ఐసీసీ బోర్డు జై షాను రెండోసారి చైర్మన్‌గా ఎంపిక చేసినట్లు ప్రకటించింది. ఈసారి కూడా ఆయనకు పోటీగా మరెవరూ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 ఆగస్టులో తొలిసారి ఐసీసీ చైర్మన్‌గా ఎన్నికైన జై షా, అదే ఏడాది డిసెంబర్ 1న బాధ్యతలు చేపట్టారు. అప్పటి చైర్మన్ గ్రెగ్ బార్క్లే మూడోసారి పదవిలో కొనసాగేందుకు ఆసక్తి చూపకపోవడంతో జై షా పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు మరోసారి ఆయనకే బోర్డు మద్దతు లభించింది.

క్రికెట్ అభివృద్ధిపై జై షా దృష్టి

ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత జై షా క్రికెట్‌ను మరిన్ని దేశాలకు విస్తరించడంపై దృష్టి పెట్టారు. 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు దక్కడం ఈ దిశగా కీలక అవకాశమని ఆయన గతంలో చెప్పారు. మహిళల క్రికెట్‌కు మరిన్ని వనరులు కేటాయించడం, టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యం ఇవ్వడం, కొత్త ప్రాంతాల్లో క్రికెట్ అభిమానులను పెంచడం తన లక్ష్యాల్లో భాగమని వెలడించారు.

బీసీసీఐ నుంచి ఐసీసీ వరకు

జై షా క్రికెట్ పరిపాలనలో 2009 నుంచి కొనసాగుతున్నారు. గుజరాత్ క్రికెట్ సంఘంలో తొలుత పనిచేసిన ఆయన, 2013లో ఆ సంఘం జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. 2019లో బీసీసీఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2021లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత ఐసీసీ బోర్డులో కీలక పాత్ర పోషించి, 2024లో చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఐపీఎల్ మీడియా హక్కుల ఒప్పందం, మహిళల ప్రీమియర్ లీగ్ ఏర్పాటు వంటి అంశాల్లో ఆయన పాత్రను బీసీసీఐ గతంలో ప్రశంసించింది.

రాబోయే రోజుల్లో ఐసీసీ ముందున్న సవాళ్లు

క్రికెట్‌లో మూడు ఫార్మాట్ల మధ్య సమతుల్యత, అంతర్జాతీయ షెడ్యూల్, మహిళల క్రికెట్ అభివృద్ధి, కొత్త దేశాల్లో ఆట విస్తరణ వంటి అంశాలు ఐసీసీ ముందున్న ముఖ్యమైన బాధ్యతలు. 2026 నవంబర్ 11 నుంచి 15 వరకు ఇండోనేషియాలోని బాలిలో ఐసీసీ బోర్డు, కమిటీల సమావేశాలు జరిగాయి. 2027-29, 2029-31 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చక్రాలపై చర్చలు, 2028 నుంచి 2035 వరకు పురుషుల ప్రధాన టోర్నీల షెడ్యూల్ అంశాలు కూడా ఈ సమావేశాల అజెండాలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రెండోసారి చైర్మన్‌గా ఎంపికైన జై షా నాయకత్వంలో ఐసీసీ తీసుకునే నిర్ణయాలపై క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

49 ఏళ్ల తర్వాత కూడా నాతోనే.. చిన్ననాటి బ్యాట్‌తో సేమ్ ఫోజులో ఫొటోను పంచుకున్న సచిన్



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తన పాత జ్ఞాపకాలను అభిమానులతో పంచుకున్నాడు. తాను తొలిసారి ఉపయోగించిన క్రికెట్ బ్యాట్‌ను 49 ఏళ్ల తర్వాత కూడా భద్రంగా దాచుకున్నానని తెలుపుతూ, సోషల్ మీడియాలో ఒక ప్రత్యేకమైన పోస్ట్ చేశాడు. తన చిన్ననాటి ఫొటోను, ఇప్పటి ఫొటోను జతచేసి పంచుకోవడం అభిమానులను ఆకట్టుకుంటోంది.ఈ పోస్టులో, సచిన్ చిన్నప్పుడు బ్యాటింగ్ స్టాన్స్‌లో నిలబడి ఉన్న ఒక బ్లాక్ అండ్ వైట్ ఫొటో, అలాగే, అదే బ్యాట్‌తో ఇప్పుడు మళ్లీ అదే ఫోజులో నిల్చున్న ఫొటోను జత చేశాడు. “మొదటి బ్యాట్ సంగతి ఇది. 49 ఏళ్ల తర్వాత కూడా నాతోనే ఉంది!” అంటూ హిందీలో ఒక క్యాప్షన్ జోడించాడు. ఈ పోస్ట్ చూసిన అభిమానులు సచిన్ తన వస్తువులకు ఇచ్చే విలువను చూసి మురిసిపోతున్నారు.సరిగ్గా నవంబర్ 15న సచిన్ ఈ పోస్ట్ చేయడం మరో విశేషం. 1989లో ఇదే రోజున సచిన్ తన 16 ఏళ్ల 205 రోజుల వయసులో పాకిస్థాన్‌తో కరాచీలో జరిగిన టెస్టు మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. తన కెరీర్ ప్రారంభమైన రోజున, తన తొలి బ్యాట్‌ను గుర్తుచేసుకోవడం ద్వారా సచిన్ పాత జ్ఞాపకాల్లోకి వెళ్లాడు.

స్పోర్ట్స్

ఆ సమయంలో ఆ కుర్రాడిలో ధోనీ కనిపించాడు.. అచ్చం అతనిలానే ముగించాడు: గవాస్కర్



అండర్-19 ఆసియా కప్ 2026 ఫైనల్‌లో యువ భారత జట్టు అసాధారణ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఓటమి అంచున నిలిచిన జట్టును, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు మానవ్ సుతార్, మోహిత్ ఉల్వాలు గెలుపు తీరాలకు చేర్చారు. ఈ విజయంతో భారత యువ జట్టుపై క్రికెట్ ప్రపంచం ప్రశంసలు కురిపిస్తోంది. 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భారత జట్టు ఒక దశలో 252 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి ఓటమి ఖాయమనిపించింది. గెలుపునకు చివరి 8 ఓవర్లలో 86 పరుగులు అవసరమైన క్లిష్ట పరిస్థితుల్లో మానవ్ సుతార్, మోహిత్ ఉల్వాలు క్రీజులో నిలిచి అద్భుత పోరాటపటిమ ప్రదర్శించారు. ముఖ్యంగా 10వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన మోహిత్ ఉల్వా, పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 49 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. చివరి బంతికి 3 పరుగులు అవసరమైనప్పుడు, క్రీజు బయటకు వచ్చి ఎక్స్‌ట్రా కవర్ మీదుగా బౌండరీ బాది చిరస్మరణీయ గెలుపును భారత్ ఖాతాలో వేశాడు.మోహిత్ ఉల్వా ప్రదర్శనపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. ‘సోనీ స్పోర్ట్స్’తో గవాస్కర్ మాట్లాడుతూ.. ఉల్వాను భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో పోల్చాడు. “అతను (ఉల్వా) ఎంఎస్ ధోనీలాంటి ప్రశాంతతను చూపించాడు. అతను ఒక ఐస్‌మ్యాన్. క్రీజులోకి రాగానే ఒక ఫోర్ కొట్టి పరిస్థితిని గమనించాడు. హెల్మెట్ తీసి, చేతులు పైకెత్తి సంబరాలు చేసుకున్నాడు. ఆ సమయంలో అతనిలో ధోనీ కనిపించాడు” అని వివరించాడు.

‘ఓం’ కోసం జుట్టు కట్ చేయడంతో అమ్మ బాగా బాధపడింది సాయిపల్లవి ఆసక్తికర వ్యాఖ్యలు!

సహజ నటిగా పేరు పొందిన సాయిపల్లవి తన పాత్రల కోసం ఎంతలా కష్టపడతారో అందరికీ తెలిసిందే. తాజాగా తన తదుపరి చిత్రం ‘ఓం: చాప్టర్ 1 -- ఉధిరమ్: ది బ్లడ్ వుడ్’ కోసం ఆమె తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సినిమాలో ఐపీఎస్ ఆఫీసర్ పాత్ర కోసం ఆమె తన పొడవాటి జుట్టును కత్తిరించుకున్నారు. అయితే, తన కొత్త లుక్‌ను చూసి తన తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారని సాయిపల్లవి స్వయంగా వెల్లడించారు.ఇటీవల బిహైండ్‌వుడ్స్‌టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఈ విషయం గురించి మాట్లాడారు. “సినిమా కథ విన్న తర్వాత నా పాత్ర ఎలా ఉండబోతోందో నాకు పూర్తిగా అర్థమైంది. ఆ పాత్ర కోసం నన్ను నేను మార్చుకోవాలని నిర్ణయించుకున్నాను. కథ నాకు ఎంతగా నచ్చిందంటే, ఈ ప్రత్యేకమైన పాత్ర కోసం నా జుట్టును కత్తిరించుకోవడానికి కూడా సిద్ధపడ్డాను” అని ఆమె వివరించారు.తన కొత్త లుక్‌ను మొదటగా వీడియో కాల్ ద్వారా తన తల్లికి చూపించానని, ఆమె ఆశ్చర్యపోయి ఎన్నో ప్రశ్నలు వేసి వెంటనే ఫోన్ కట్ చేశారని సాయిపల్లవి గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత తన తండ్రి ఫోన్ చేసి, “నువ్వు విగ్ పెట్టుకున్నావా?” అని అడిగారని నవ్వుతూ చెప్పారు. ఇది పాత్ర కోసమేనని వారికి వివరించానని, ఈ మార్పుకు వారు అలవాటు పడటానికి కొంత సమయం పట్టిందని తెలిపారు.ఈ విషయంపై చిత్ర దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి స్పందించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై దర్యాప్తు చేసే నిత్యా రెడ్డి అనే ఐపీఎస్ ఆఫీసర్ పాత్రకు పొట్టి జుట్టు సరిగ్గా సరిపోతుందని ఆయన అన్నారు. నిజ జీవిత ఐపీఎస్ అధికారి మెరిన్ జోసెఫ్ స్ఫూర్తితో ఈ లుక్‌ను రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. కథ పట్ల సాయిపల్లవికి ఉన్న నిబద్ధత వల్లే ఈ మేకోవర్ సాధ్యమైందని ఆయన ప్రశంసించారు.ఈ చిత్రంలో సాయిపల్లవితో పాటు ధనుష్, మమ్ముట్టి, శ్రీలీల, నసీరుద్దీన్ షా వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు



రానుంది. పాత్ర కోసం సాయి పల్లవి చూపిన అంకితభావాన్ని ఆమె అభిమానులు ప్రశంసిస్తున్నారు.

బాంబు బెదిరింపుల వేళ అమితాబ్ పోస్ట్..

‘బతికిపోయాం’ అంటూ వ్యాఖ్య

బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ చేసిన ఓ చిన్న సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వరుస బాంబు బెదిరింపులు, తన నివాసం బయట కాల్పులకు కుట్ర జరిగినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. గత రాత్రి ఆయన ఎక్స్ వేదికగా ‘బచ్ గయే’ (బతికిపోయాం) అని రాశారు. అయితే ఈ వ్యాఖ్య వెనుక కారణాన్ని మాత్రం వెల్లడించలేదు.మరోవైపు, అమితాబ్ నివాసం ‘జల్సా’ బయట కాల్పులకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ షూటర్లను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. పంజాబ్‌కు చెందిన వికాస్ ఠాకూర్ అలియాస్ విక్కీ, దీపక్ సింగ్ అలియాస్ దీపక్‌ను శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీ వ్యాపారిపై కాల్పులు జరిపి డబ్బులు వసూలు చేయడంతో పాటు, అమితాబ్‌ను లక్ష్యంగా చేసుకోవాలని నిందితులు పథకం రచించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లపై అమితాబ్ చేసిన వ్యాఖ్యలే ఆయనను లక్ష్యంగా చేసుకోవడానికి కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. గత నెలలోనే అమితాబ్ నివాసం సహా పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని మూడుసార్లు బాంబు బెదిరింపు ఈ-మెయిళ్లు వచ్చాయి. దీంతో జల్సా వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. నిందితుల నుంచి ఆయుధాల సరఫరా, గ్యాంగ్ నెట్‌వర్క్ వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.



గడ్డకట్టే నీటిలో 6 గంటలు.. ‘మాతృభూమి’ సినిమా కోసం సల్మాన్ కష్టాన్ని వెల్లడించిన దర్శకుడు

బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ తన సినిమా కోసం ఎంతటి కష్టానికైనా సిద్ధపడతారని మరోసారి నిరూపించారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం ‘మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్’ షూటింగ్‌లో భాగంగా గడ్డకట్టే చల్లని నీటిలో రోజుకు ఆరు గంటల పాటు గడిపారని దర్శకుడు అపూర్వ లఖియా వెల్లడించారు. తడిసిన దుస్తులతోనే భోజనం చేస్తూ చిత్రీకరణలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సినిమా కోసం తొలుత ముంబైలోని స్టూడియోలో ఓ కీలక సన్నివేశాన్ని చిత్రీకరించాలని భావించారట. అయితే సహజత్వం కోసం సెట్‌లో కాకుండా నిజమైన ప్రదేశంలోనే షూట్ చేయాలని సల్మాన్ సూచించడంతో సెప్టెంబర్ చివర్లో చల్లని నీటిలో చిత్రీకరణ జరిపినట్లు దర్శకుడు చెప్పారు. ఆ నీటి ఉష్ణోగ్రత దాదాపు సున్నా డిగ్రీలకు దగ్గరగా ఉందని వివరించారు. సల్మాన్‌తో పాటు ఇతర నటులు చలికి వణికిపోవడం నటన కాదని, నిజంగానే అంతటి చలిని భరించారని పేర్కొన్నారు. ఈ సన్నివేశాన్ని ఒక్కరోజులో పూర్తి చేయాలనుకున్నా.. రెండున్నర రోజులు పట్టిందని అపూర్వ తెలిపారు. నటీనటులు ఎదుర్కొన్న కష్టాన్ని చూసిన సిబ్బంది, తామే ఆ సీన్ చేస్తున్నంత ఇదిగా చలికి వణికిపోయారని చెప్పారు. సల్మాన్ ఖాన్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జియో స్టూడియోస్ ఆల్ ఇండియా పంపిణీ బాధ్యతలు చేపట్టగా, విదేశీ పంపిణీని జీ స్టూడియోస్ నిర్వహిస్తోంది. 2026 డిసెంబర్ 4న ఈ సినిమా విడుదల కానుంది.



ఎన్నో హిట్స్ చూశా కానీ ఈ సినిమా అనుభూతే వేరు: అల్లు అరవింద్



“గత కొన్ని దశాబ్దాలుగా ఎన్నో బ్లాక్‌బస్టర్లు నిర్మించాను. అయితే, ‘ఆకాశంలో ఒక తార’ సినిమా చేస్తున్నప్పుడు కలిగిన ఉత్సాహం మాత్రం చాలా ప్రత్యేకమైనది” అని ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ పేర్కొన్నారు. వెర్సటైల్ స్టార్ దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్ర ప్రీ-రిలీజ్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశాడు. నవంబర్ 20న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రం గురించి అల్లు అరవింద్ మాట్లాడుతూ.. ఇంతటి గొప్ప కథను ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. హీరో దుల్కర్ సల్మాన్‌ను ప్రశంసిస్తూ.. అతడు అత్యంత సంస్కారవంతుడని, వెండితెరపై పోషించే పాత్రల కంటే నిజ జీవితంలో ఎంతో సౌమ్యుడని కొనియాడారు. ఇదే చిత్రంతో కథానాయికగా పరిచయమవుతున్న సాత్విక అద్భుతంగా నటించిందని, ఆమె ప్రతిభకు ముగ్ధుడనై అప్పుడే మరో రెండు చిత్రాలకు ఒప్పందాలు కూడా చేసుకున్నానని సరదాగా వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఆమె గొప్ప తారగా ఎదుగుతుందనే నమ్మకం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు పవన్ సాధినేని తొలి చిత్రం నుంచే తనతో కలిసి పనిచేయాలని అనుకున్నానని, ఈ సినిమాతో ఆ అవకాశం రావడం సంతోషంగా ఉందని అల్లు అరవింద్ తెలిపారు. తన ఆప్తమిత్రుడు అశ్వినీదత్ కుమార్తెతో కలిసి పని చేయడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. జీవీ ప్రకాష్ కుమార్ అద్భుతమైన సంగీతాన్ని అందించారని, ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక గొప్ప అనుభూతిని మిగుల్చుతుందని ఆయన పేర్కొన్నాడు. పవన్ సాధినేని దర్శకత్వంలో గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా, లైట్‌బాక్స్ మీడియా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రుతి హాసన్, రుహాని శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com